# QUESTION BANK FOR SUMMATIVE ASSESSMENT

**CLASS – IX TELUGU (IInd LANGUAGE)**

**SECOND TERM**

## విషయసూచిక

### వాచకము


పద్యభాగము : 5. ఆంధ్రనాయక శతకము - కాసుల పురుషోత్తమ కవి

6. గిజిగాడు - గుర్రం జాషువా

7. పిలుపు - బాలగంగాధర తిలక్

10. సుభాషిత రత్నాలు - వివిధ కవులు

గద్య భాగము : 5. తుమ్మచెట్టు - గోపీచంద్

6. ఆధునిక భాష - చేకూరి రామారావు.

8. ప్రపంచ శాంతి సమితి సమావేశం - శ్రీ శ్రీ

9. కొంగ – ఎండ్రి - పరవస్తుచిన్నయసూరి

ఉపవాచకము : 3. మేధావులలో మేటి - మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

4. మహిళలలో మణిపూస - కనుపర్తి వరలక్ష్మమ్మ

6. సుప్రసిద్ధ వెయిట్ లిఫ్టర్ - కరణం మల్లేశ్వరి

వ్యాకరణము :

1. సంస్కృత సంధులు (సవర్ణ దీర్ఘ సంధి , గుణ సంధి , వృద్ధి సంధి , యణాదేశసంధి )

2. ప్రకృతి వికృతులు

3. పర్యాయపదములు

4. జాతీయములు

5. సామెతలు

6. లేఖారచనము

7. వ్యాసములు

8. అపరిచిత గద్య భాగము

## పద్యభాగము

(5) 1. ఆంధ్ర నాయకశతకము : (4 మార్కులు)

ప్రశ్నలు :

1. విష్ణువు శక్తిని, కవి వ్యంగ్యంగా ఎలా వర్ణిస్తున్నాడు ?
2. విష్ణువుకి ఖ్యాతి ఎలా ఎవరి వల్ల వచ్చిందని కవి అంటున్నాడు ?
3. రాముడు లంకను ఎలా గెలవగలిగాడని కవి అంటున్నాడు?
4. మిత్రులపైన , భక్తులపైన విష్ణువుకు గల దయ ఎలాంటిదని కవి చెప్తున్నాడు ?

సందర్భములు : ( 3 మార్కులు )

1. ఇట్టిదే నీ దయారసం బెంచి చూడ !

2. మొదటి నుండియు నీవు దామోదరుండవే !

3. వివిధ పూజోత్సవములు నిర్విఘ్నములుగ

జేసికొన కున్న నీకు బ్రసిద్ధి గలదె !

4. -------------- లావు చేత

నిర్జరారుల గెలువంగ నీ తరంబె !

2. గిజిగాడు (8 మార్కులు)

(6) . ప్రతిపదార్థమును వ్రాయవలసినవి : పద్యములు :

1. తేలిక గడ్డి పోచలను దెచ్చి , రచించెద నీవు తూగుటు

య్యేల గృహంబు, మానవుల కేరికి సాధ్యము గాదు, దానిలో

జాలరు, లందులో జిలుగు శయ్యలు నంతి పురంబులొప్పగా

మేలు భళీ ! పులుంగుటెకి మీడవురా గిజిగాఁడ ! నీడజా!

2. నీ గిజిగాని నామకము నీ తెలివింబ్రకటించు గూడు, నీ

పై గల సోయగంబవని మానవ కోటికి ముద్దు సేయునో

యీ! గిజిగాడ ! భీతిలకు; మీవు ధరాతలినున్న బిట్టుగా

వాగెడు నాస్తికుల్తలలు వంతు రనంతుని చెంత ఖిన్నులై .

3. జిలుగుంబంగరు రంగుల గులుకు మేల్చిన్నారి పూగుత్తి నొ

మ్ములు గీలించిన తుమ్మకొమ్మలకు , నీవు న్నీ సతీరత్నమూ

యెల గీముస్ దగిలించి రేఁబవలు హాయిందూఁగరా గాడ్పు బి

డ్డలు మీ కూడిగ మాచరింప , గిజిగాడా నీకు దీర్ఘాయువౌ!

ప్రశ్నలు :   (4 మార్కులు )

1. గిజిగాడు ఎందుచేత మొనగాడు అయ్యాడు?

2. గిజిగాడు గృహాన్ని ఎలా నిర్మిచుకుంటాడు?

3. నాస్తికులు భగవంతుని ముందు ఎందుకు తలలు వంచుతారు?

4. జాషువా కవి రచనలోని విశిష్టతను తెలుపుము?

సందర్భములు :  ( 3 మార్కులు )

1. గిజిగాడా నీకు దీర్ఘాయువౌ!

2. నీ యలఘు సుఖంబు మాకు గలదా!

3.  పులుంగు టెకి మీడవురా గిజిగాఁడ ! నీడజా !

7. పిలుపు: ప్రశ్నలు : (4 మార్కులు)

1. ధరిత్రి మీద నిప్పురవ్వలు ఎందుకు మండాయి ? ఆ నిప్పురవ్వలు ఏమిటి ?

2. మానవత్వం ఎందుకు తెల్లబోయింది?

3. మూడవ ప్రపంచ యుద్ధం వస్తే ప్రపంచ దేశాల స్థితి , మానవ జీవితం ఎలా ఉంటుంది ?

4. సైనికుల కనుగుడ్లలో ప్రతిఫలించే నిజాలు, దరిద్రుడు బూడిదలో వ్రాసుకున్న మాటలు ఏమిటి ?

సందర్భములు : ( 3 మార్కులు )

1. ప్రభాత విపంచిక పలికిస్తారా?

2. బూడిదలో వ్రాసుకున్న మాటలు .

3. మానవత్వం తెల్లబోయిన దీన దృశ్యం .

10. సుభాషిత రత్నాలు :

ప్రతి పదార్ధములు : ( 8 మార్కులు )

1. దానము చేయకోరిన వదాన్యున కీయగ శక్తి లేనిచో

నైన పరోపకారమునకై ఒక దిక్కున తెచ్చియైన ఈ

బూనును మేఘుడంబుధికి వోయి జలంబుల దెచ్చి యీయడే

వాన, సమస్త జీవులకు వాంఛిత మింపెసలార? భాస్కరా !

2. హర్తకు గాదు గోచరమహర్నిశముస్ సుఖపుష్టి సేయు స

త్కీర్తి ఘటించు విద్యయను దివ్యధనంబఖిలార్థకోటికిస్

పూర్తిగ నిచ్చినస్ పెరుగు, వోదు యుగాంతపు వేళనైన, భూ

భర్తలు తద్ధనాధికుల పట్టున గర్వము మానుటొప్పగుస్.

3. బంధుర సద్గుణాఢ్యుఁడొక పట్టున నాపదనొంది యైన దు

స్సంధి తలంప, డన్యులకు చాల హితంబొనరించు గాక , శ్రీ

గంధపు చెక్క రాగిలుచుగాదె శరీరులకుత్సవార్థమై

గంధము లాత్మపుట్ట తరుగంబడి యుండుటలెల్ల , భాస్కరా !

ప్రశ్నలు : (4 మార్కులు)

1, విద్య యొక్క ప్రాధాన్యత ఎట్టిది ?

2. గురువుల గుణము లెట్టివి ?

3.దాత పరోపకారమునకై ఏమి చేయును?

సందర్భములు :  ( 3 మార్కులు )

1.  చదువ పద్యమరయ చాలదా ఒక్కటి?

2. తద్ధనాధికుల పట్టున గర్వము మానుటొప్పగుస్.

3. ఆశపుట్టి మనుజుడారీతి చెడిపోవు .

గద్యభాగము

5. తుమ్మచెట్టు :

ప్రశ్నలు : (4 మార్కులు)

1. తుమ్మచెట్టు వల్ల రైతులకు కలిగే లాభాలేమిటి?

2. ఒకప్పుడు తుమ్మ చెట్టుకి ఎలాంటి ప్రాముఖ్యం ఉండేది?

3. ఇప్పటి కుర్రవాళ్ళు తుమ్మచెట్టుని ఎలా ఈసడించు కుంటారు? ఎందు వల్ల?

4. తుమ్మచెట్టు అలవాట్లు ఎలాంటివి ?

లఘు ప్రశ్నలు : (2 మార్కులు)

1. తుమ్మచెట్టు పూలు ఎలా ఉంటాయి?

2. తుమ్మచెట్టు ఆకారాన్ని వర్ణించండి .

3. వివిధ భాషలలో తుమ్మచెట్టుకి గల పేర్లు .

4. కొత్త కామందు ప్రవర్తనను వర్ణించండి .

సందర్భములు : ( 3 మార్కులు )

1. పిల్ల కాకి కేం తెలుసు వుండేలు దెబ్బ .

2. ఒక మంచిమాట . ఒక చల్లని చూపు ! అదే నేడు కరువైంది .

3. మా మీద వాళ్ళ కంత మమకారం ఉండేది .

4. తాతల అనుభవాలు మనవలకేం తెలుస్తాయి ?

5. భూదేవికీ మీకూ వున్న సంబంధం పూర్తిగా తెగిపోయింది .

ఆధునిక భాష

ప్రశ్నలు :                                   (4 మార్కులు)

1. శైలీకరణం అంటే ఏమిటి ?

2. కావ్య భాషే గ్రాంధిక భాష అన్న విషయాన్ని వివరించండి .

3. దేశంలో విద్యా వ్యాప్తి వల్ల వచ్చిన మార్పులు ఏమిటి ?

లఘు ప్రశ్నలు :                              (2 మార్కులు)

1. సులభ గ్రాంధికం అంటే ఏమిటి ?

2.ఆధునిక కాలంలో తెలుగునాట ఉద్యమాలు నడిపిన కొందరిని పేర్కొనండి .

3. ప్రాచీనకాలంలో సమాచారాన్ని ప్రజలకు ఎలా అందించారు ?

సందర్భములు : ( 3 మార్కులు )

1. ప్రాచీనకాలంలో భాషారచన అంటే సాహిత్య రచనే .

2. రాసే భాషకు మాట్లేడే భాషే మూలం .

3. ఈ భేదాలు ధ్వనుల్లోను , పదస్వరూపం లోను , వాక్య రచనలోనూ వుంటాయి .

ప్రపంచ శాంతి సమితి సమావేశం

ప్రశ్నలు : (4 మార్కులు)

1. లండన్ లో శ్రీ శ్రీ అనుభవాలను వివరించండి .

2. ప్రపంచ శాంతి సమితి బృందం సభ్యుల స్టాక్ హోం అనుభవాలను వివరించండి .

3. మద్రాసు నుండి మాస్కో వరకు శ్రీ శ్రీ ప్రయాణ వివరాలను సంగ్రహించండి .

లఘు ప్రశ్నలు : (2 మార్కులు)

1. శ్రీ శ్రీ విదేశీ ప్రయాణానికి పాస్ పోర్టు ఎలా సంపాదించారు ?

2. శ్రీ శ్రీ విద్యాభ్యాసం ఎట్లు సాగింది ?

3. శ్రీ శ్రీ మాస్కో ప్రయాణం ఎట్లు సాగింది ?

సందర్భములు : ( 3 మార్కులు )

1. ఎంతో ఆత్మవిశ్వాసంతో అతడు నాతో మాట్లాడాడు.

2. విశాఖపట్టణం తప్ప మిగిలిన ఊళ్ళ న్నీ విదేశీయమే అనిపించింది .

3. నేను కూడా తెలుగులో ఒక జానపదగేయం పాడి తగు మాత్రం చప్పట్లు సంపాదించుకున్నాను .

9. కొంగ - ఎండ్రి

ప్రశ్నలు : (4 మార్కులు)

1. కొంగ చేపలతో చెప్పిన కపట వృత్తాంతాన్ని వ్రాయండి .

2. కొంగ తనను జలాశయానికి తీసుకొని పోవటం లేదని ఎండ్రి ఎలా గ్రహించింది ?

3. కొంగ ఎండ్రి తో చెప్పిన కపట నీతి వాక్యాలు.

లఘు ప్రశ్నలు: (2 మార్కులు)

1. ఎండ్రి కొంగ బారి నుండి ఎలా తప్పించుకుంది?

2. నదీ తీరంలో కొంగ ఎండ్రి తో ఏమని చెప్పింది ?

3. కొంగ – ఎండ్రి కథలోని నీతి ఏమిటి?

సందర్భములు : ( 3 మార్కులు )

1. కాల నియోగంబు meerమీఱ నేరికి శక్యంబు ?

2. ప్రారబ్ధ కర్మవశంబున మీ తగులంబొక్కటి ప్రాప్తంబయ్యె .

3. సకల దోషంబులకు మూలంబయిన లోభంబు విసర్జించవలయు .

ఉపవాచకము :

3.  మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ . ( మేధావులలో మేటి )

ప్రశ్నలు   :                    (2 x 5=10 మార్కులు)

1.  ఆజాద్ వ్యక్తిత్వంలోని విశిష్టత  .

2. అబుల్ కలామ్ 'ఆజాద్' ఎలా అయ్యాడు ?

3. స్వాతంత్ర్యోద్యమంలో అజాద్ పాత్ర .

4. ఆజాద్ పత్రికా నిర్వహణను గూర్చి తెల్పండి .

4.  కనుపర్తి వరలక్ష్మమ్మ (మహిళల లో మణిపూస )          (2 xxx 5 = 10 మార్కులు )

1. స్త్రీ హితైషిణీ మండలి ద్వారా వరలక్ష్మమ్మ స్త్రీలకు చేసిన సేవను వివరించండి .

2. వరలక్ష్మమ్మ రచనలను వివరించండి.

3. వరలక్ష్మమ్మ విద్యాభ్యాసం గురించి వ్రాయండి.

6, కరణం  మల్లేశ్వరి (సుప్రసిద్ధ వెయిటు లిఫ్టర్ )                (2x 5=10 మార్కులు)

1. అంతర్జాతీయ స్థాయిలో మల్లేశ్వరి నెలకొల్పిన రికార్డులు .

2. కరణం మల్లేశ్వరి బాల్యము, విద్యాభ్యాసము .

3. మల్లేశ్వరి జాతీయ స్థాయిలో పొందిన పతకాలను అవార్డులను వివరించండి .

లేఖారచనము ( 8 మార్కులు)

1. నీవు గావించిన ఒక వినోదయాత్ర గూర్చి తెలుపుచూ నీ మిత్రునకు ఒక లేఖ వ్రాయుము .

2. రక్తదాన ఆవశ్యకతను తెలియజేస్తూ నీ స్నేహితునకు స్నేహితురాలికి లేఖ .

3. విజయనగర నివాసి శ్రీ కరి హైదరాబాదులో ఉన్న శ్రీలలితకు వేసవి సెలవులను గడుపుటకు రమ్మని ఆహ్వానిస్తూ వ్రాయు లేఖ .

4. విజయవాడలో నివసిస్తున్న రవి తమ ప్రాంతములోని ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యను గురించి పత్రికా సంపాదకునకు లేఖ .

5. నీ సైకిలు దొంగిలించబడినదని ఫిర్యాదు చేస్తూ పోలీసు అధికారికి లేఖ వ్రాయుము .

వ్యాసరచన : (10 మార్కులు)

1. విద్యార్థులు - క్రమశిక్షణ

2. జాతీయ సమైక్యత

3. విజ్ఞాన , వినోద యాత్రలు

4. లలిత కళలు

5. పర్యావరణ పరిరక్షణ

6. నీకు నచ్చిన కవి

# అపరచిత గద్యం

**6x2=12 మార్కులు**

పారశీకులు ఆర్యులు రక్త సంబంధీకులు , పొరుగువారు , వారు ‘స’ ద్వనిని ‘హ’ గ ఉచ్ఛరించేవారు. అందుచేత సప్తసింధు ప్రదేశంలో నివాసమేర్పరచుకున్న తమ సోదరుల దేశాన్ని వారు “హస్త హిందు” అన్నారు . అదే క్లుప్తంగా “హిందూ” అయింది . ఋగ్వేదంలో సప్తసింధు పేరు కొన్ని చోట్ల ఏడు నదుల ప్రదేశం అను అర్థంలో అనేక పర్యాయాలు వచ్చింది . సప్తసింధు లోని నదుల పేర్లు కాలక్రమములో మార్పు చెందాయి. వరుష్ణి నదిపై ఇంద్రునికి అమితదయ. అది నేడు రావి అనగా ఐరావతి అయింది . అసిక్ని మారి చనాబ్ అనగా చంద్రభాగానది లేదా చీనాబ్ అయింది . విసాబ్ అనగా విపాశీనది . ఇదే పేరు నేడు వ్యాస మహర్షి పేరుకు ముడి పెట్టబడి యాసే అనగా వ్యాస అయింది . విత్తస్తానది జీలం నది అయింది . శతుద్రి సట్లజ్ అయింది . ఏడవ నది సరస్వతి ఘర్ఘరకు పాయయై కురుక్షేత్రం గుండా ప్రవహిస్తుంది .

ప్రశ్నలు :

1. భారతదేశానికి హిందూ దేశమని పేరెలా వచ్చింది ?

2.సప్త సింధు శబ్దం మనకు దేనిలో ఏ యే అర్థాల్లో కనిపిస్తుంది .

3.రావి, చీనాబ్ , బయాస్ ల ప్రాచీన నామాలేంటి ?

4. శతుద్రి వితస్తా నదులను ఇపుడేమని పిలుస్తున్నారు ?

5. సప్త సింధు నదుల్లోని ఏడవ నది పేరేంటి ? ఇది ఏ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది ?

6. 1) “సప్త సింధు నదులు” విగ్రహ వాక్యం రాసి సమాస నామం వ్రాయుము .

2) “పొరుగువారు” అర్థము వ్రాయుము .

## అపరచిత గద్యం

**6x2=12 మార్కులు**

**I)** క్రింది గద్యాంశాన్ని చదివి, దిగువనీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి .

నవ్యాంధ్ర కవిత్వ శుభోదయానికి గురజాడను వేగుచుక్కగా కొందరు సహృదయులు భావించారు . గురజాడ కవిత్వరంగంలో చేసిన సాహస ప్రయోగాలు ప్రాచీన కవులలో పాల్కురికి సోమనాధుని తలపించును. ఇద్దరూ తమ కాలంలో వ్యవహారంలో ఉన్న పదాలకు, పలుకుబడులకు గ్రాంధికత కల్పించారు. ఇద్దరూ ఛందస్సులో కొత్త మార్గాన్ని అవలంబించారు. . గురజాడ చేసిన అత్యంత సాహసోపేతమైన ప్రయోగాలలో ముత్యాలసరము ఛందమొకటి. పద్యం నుండి గేయానికి మారిపోవుటయే గొప్ప ప్రయోగం . మూడున్నర చిన్న పాదాల గేయంలో తెలుగు వారి కష్ట సుఖాలను గురజాడ గానం చేసారు. “ముత్యాల సరములు” అనే సంపుటిలోని కన్యక , పూర్ణమ్మ , లవణరాజుకల, దేశభక్తి మొదలగు ఖండికలన్నీ నవ్య కవిత్వానికి మణిరత్నాల వంటివి. దేశభక్తి గేయం వంటి గేయం భారత సాహిత్యంలోనే లేదని విజ్ఞుల అభిప్రాయం. ఈ గేయం ద్వారా దేశీయులలో దేశభక్తిని ప్రబోధించారు . ముత్యాలసరము అనే గేయంలో నిర్మలమైన విశ్వ మానవ ప్రేమ భావాన్ని చాటి చెప్పారు. పూర్ణమ్మలో వృద్ధ వివాహాన్ని నిరసించారు .

ఈ విధంగా కవిత్వంలో అనేక నవ్య ప్రక్రియలకు గురజాడ మార్గదర్శకులైనారు . వీరి ముత్యాలసరము ఛందమును చేపట్టిన వారిలో రాయప్రోలు , అబ్బూరి , కృష్ణ శాస్త్రి , శ్రీ శ్రీ మొదలగు ప్రసిద్ధ కవులున్నారు .

ప్రశ్నలు :

1. గురజాడ , పాల్కురికి సోమనాథుడు – వీరిద్దరిలో గల సామ్యమేమి?

2.గురజాడ “ముత్యాలసరము” అనే గేయం ద్వారా చాటి చెప్పినదేమిటి ?

3.గురజాడ చేసిన నూతన ప్రయోగమేమిటి?

4. నవ్య కవిత్వానికి మణి దర్పణాల వంటివి ఏవి ?

5.గురజాడ మార్గాన్ని అనుసరించిన కవులెవరు ?

6. (1) “దర్పణం “ అనే పదానికి అర్థం వ్రాయండి .

(2) “పద్యం” అనే పదానికి వికృతి పదాన్ని వ్రాయండి .

అపరచిత గద్యం

6x2=12 మార్కులు

ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభం నుండి దాదాపుగా పాతిక సంవత్సరాలకు పైగా తెలుగు నాటకములు వ్రాసి విద్యాధికులను అలరించిన వారు పానుగంటి లక్ష్మీనరసింహరావు గారు. నాటక శిల్పమును గూర్చి , నాటక ప్రదర్శనములను గూర్చి కొన్ని ఖచ్చితమైన అభిప్రాయములలో ప్రౌఢ నాటక సాహిత్యమును సృష్టించుట పానుగంటి వారి విశిష్టత . వీరి నాటకములలో రాధాకృష్ణ , విప్రనారాయణ , కంఠాభరణము , సరస్వతి , రంగస్థలముపై ప్రదర్శింపబడినవి. సజీవ పాత్ర చిత్రణ , చక్కని రసనిర్వాహణ, హాస్య వైభవము , వీరి నాటకములను ఆహ్లాద దాయకములుగా చేసినవి. వీరి నాటకములలో చాలా భాగము పఠన పాఠనములకు కూడా పనికి వచ్చు సాహిత్య భాగములగుట గమనార్హము .

పానుగంటి నాటకములకు నాంది ప్రస్తావనలు వ్రాసియిచ్చిన కూచిమంచి నరసింహము కూడా రెండు నాటకములకు కర్త. అవి శిల్ప సుందరములై పానుగంటి వారి పద్ధతులను పుణికి పుచ్చుకున్నవి. వనవాసి, రూపలత అన్నవి ఆనాటకములు .

ఈ శతాబ్ది ఆరంభము నుండి వచ్చిన నాటకములలో అత్యధిక భాగము సంగీతమునకు ప్రాధాన్యమిచ్చినవి. ప్రేక్షకుల అభిరుచి , నాటక సమాజ సభ్యుల గాన కళా ప్రీతి వల్ల కవులు కూడా సంగీతమునకే ప్రాధాన్యమిచ్చిరి . పానుగంటి వారొక్కరు మాత్రం బాహాటముగా దీనిని వ్యతిరేకించిరి.

ప్రశ్నలు :

1. పానుగంటి వారి ఏయే నాటకాలు రంగస్థలంపై ప్రదర్శింపబడ్డాయి ?

2.పానుగంటి వారు దేనిని వ్యతిరేకించారు?

3. పానుగంటి వారి నాటకాలు ఆహ్లాద దాయకము అగుటకు కారణమేమి ?

4. కూచిమంచి నరసింహం గారు రచించిన నాటకాలేవి ?

5.పానుగంటి విశిష్టత ఎట్టిది ?

6. (1) “ప్రీతి” ఈ పదానికి అర్థాన్ని వ్రాయండి.

(2) “సజీవ” ఈ పదానికి వ్యతిరేకార్థక పదాన్ని వ్రాయండి .

## అపరచిత గద్యం

6x2=12 మార్కులు

విశాల విశ్వంలో ఎందరో పుడుతుంటారు , ఎందరో గిడుతుంటారు . వారిలో కొందరికి మాత్రమే గమ్యం ఉంటుంది. అందులో కొందరు గమ్యసాధనకై కృషి చేసి విజయాన్ని సాధిస్తారు. అలా లక్ష్యాన్ని సాధించిన వారే మహాత్ములు. ఆదర్శ మూర్తులవుతారు. అట్టి మహోన్నత వ్యక్తులలో మదర్ థెరిస్సా ఒకరు . ఆమెలో ఉన్న నిస్వార్ధ సేవాతత్పరతను , ప్రేమను , దయా గుణాన్ని ప్రపంచం గుర్తించి గౌరవించింది. మదర్ ఆమె అనుచరులు ప్రత్యేకమైన జాతికి చెందినవారు . ఈ జాతి ప్రపంచానికి అతీతమయిన సజాతి, వారి దృష్టి విశ్వ జననీయమైనది. వారి కృషి మానవసేవ, వారి లక్ష్యం ప్రపంచశాంతి. మదర్ పేదల యెడల చూపించే అనురాగాన్ని మానవులందరూ నేర్చుకొన్ననాడు లోకంలోనే పేదరికం , దుఃఖం నశించిపోతాయి. ఆమె జీవితం విశ్వశాంతికి సంకేతం . విశ్వప్రేమకు సందేశం . ప్రపంచంలో ఏ మారుమూలకైన అభాగ్యులను, ఆదుకోవడానికి తన ప్రేమ హస్తాన్ని అందిస్తుంది. ఆమె అందరికీ మాత , విశ్వమాత .

ప్రశ్నలు :

1. ఎట్టివారిని మహాత్ములని పిలుస్తారు ?
2. మదర్ ను ప్రపంచం ఏ విధంగా గుర్తిస్తుంది ?
3. మదర్ , ఆమె అనుచరుల లక్ష్యం ఏమిటి ?
4. మదర్ తన సేవనెలా అందిస్తుంది ?
5. ఆమె జీవితం నుండి మనం గ్రహించ వలసింది ఏమిటి ?
6. (1) "సజాతి" వ్యతిరేకార్ధ పదమును వ్రాయుము.

   (2) "విశ్వం" పదానికి అర్ధం వ్రాయుము .

## అపరచిత గద్యం

**6x2=12 మార్కులు**

విప్రులంతా పాండవులను ఆశీర్వదించి వెళ్ళిపోయారు . బాహ్యపరివారం అంతా వీడ్కోలు పొంది వెళ్ళారు . విప్రుడగు ధౌమ్యుడు, పాండవులూ, ద్రౌపదీ కొంత దూరం వెళ్ళి ఆ రాత్రి అక్కడ విశ్రమించారు. రాత్రి ధర్మరాజు భవిష్యత్కార్యక్రమం గూర్చి ప్రస్తావించాడు . మత్స్య దేశపు రాజు విరాటుడు సుధర్మ వర్తి . అతని కొలువులో తగిన పనులు చేస్తూ కాలక్షేపం చేద్దాం అన్నాడు . అపుడు అర్జునుడు అన్నగారి పూర్వ వైభవం , ప్రస్తుత దీనస్థితి తలుచుకుని ధర్మరాజుతో నీవు ఎపుడూ ఇతరులను కొలిచి ఎరుగవు. విరాటుని కొలువులో ఎట్లా ఉండగలవు? అన్నాడు. ధర్మరాజు వెంటనే “సన్యాసి వేషం దాల్చి గౌరవంతో పుణ్యకథలు వినిపిస్తుంటాను . ఒక్కొక్కప్పుడు అతనితో మృదు దూత్యంతో క్రీడిస్తాను. నా దగ్గరున్న రకరకాల పాచికలు చూపిస్తాను. కంకుడనే పేరుతొ వర్తిస్తాను . నా పూర్వచరిత్ర అడిగితే ధర్మరాజు దగ్గర ఉండే వాడినని చెబుతాను అన్నాడు. వలలుడనే పేరుతొ భీముడు వంటల వాడు గాను , బృహన్నల అనే పేరుతొ అర్జునుడు నాట్య గురువుగానూ , దామ్రగంధి పేరున నకులుడు అశ్వశిక్షకుడుగను, తంత్రీపాలుడనే పేరుతొ సహదేవుడు గోరక్షకుడు గాను విరటుని కొలువులో చేరుతామన్నారు.

ప్రశ్నలు :

1. పాండవులతో వెళ్ళిన విప్రుడెవరు ?

2. విరాటు డెవరు ?

3. అర్జునుడు ఏది తలుచుకొనెను?

4. విరాటరాజు వద్ద అర్జునుడు ఎలా చేరటానికి సిద్ధపడెను ?

5. నకుల, సహదేవులు విరటుని కొలువులో ఎలా చేరటానికి సిద్ధపడ్డారు ?

6. (1) "కొలువు" అనే పదానికి అర్ధము రాయండి.

   (2) "విప్రుడు" అనే పదానికి పర్యాయ పదం రాయండి .

సంస్కృత సంధులు : 5 మార్కులు

సిలబస్ : 1. సవర్ణదీర్ఘ సంధి 2. గుణ సంధి

3. వృద్ధి సంధి 4. యణాదేశ సంధి

1. సవర్ణదీర్ఘ సంధి : సూత్రము : అ , ఇ , ఉ , ఋ లకు సవర్ణములు పరమైనచో వాని దీర్ఘములు ఏకాదేశమగును.

ప్రశ్నలు :

1. సవర్ణములనగా నేమి?
2. దేవ + ఆలయము --- కలిపి వ్రాయుము .
3. గురూపదేశము ------ విడదీయుము .
4. ఏకాదేశము అనగా నేమి ?
5. కవీశ్వరుడు ---------- విడదీయుము.
6. మాతృ + ఋణము ------ కలిపి వ్రాయుము .
7. పితౄణము ------విడదీయుము .

2. గుణసంధి : సూత్రము : అకారమునకు ఇ , ఉ , ఋ లు పరమైనచో వరుసగా ఏ , ఓ , అర్ లు ఆదేశమగును .

ప్రశ్నలు :

1. ఏటిని గుణములు అందురు ?

2. మహర్షి ---- పదమును విడదీయుము.

3. దేవ + ఇంద్రుడు ----- కలిపి వ్రాయుము .

4.పరోపకారము ---- విడదీయుము .

5. దైవ + ఉపదేశము ----- కలిపి వ్రాయుము .

3. వృద్ధి సంధి : సూత్రము : అకారమునకు ఏ , ఐ లు పరమైనచో 'ఐ' కారమును ఒ , ఔ , పరమైనచో 'ఔ' కారమును ఆదేశమగును .

ప్రశ్నలు :

1. ఐ , ఔ , లను ఏమని అందురు ?

2. మహైశ్వర్యము ------ పదమును విడదీయుము .

3. దివ్య + ఔషధ ---- కలుపుము .

4. దేశౌన్నత్యము ----- పదమును విడదీయుము.

5. ఏక + ఏక ------- కలుపుము .

4. యణాదేశ సంధి : సూత్రము : ఇ , ఉ , ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనచో య , వ , ర లు ఆదేశమగును .

ప్రశ్నలు :

1. ఆదేశము అనగా నేమి ?

2. యణ్ణులు అని వేటిని అందురు ?

3.ప్రత్యక్షము --- పదమును విడదీయుము .

4.పితృ + ఆజ్ఞ ----- కలిపి వ్రాయుము .

5. గుర్వను గ్రహము ---- పదమును విడదీయుము .

పర్యాయ పదములు : 3 మార్కులు

( మూడు వ్రాయాలి . ఒక దానికి ఒక మార్కు )

| | | | |
|---|---|---|---|
| 1. తనువు | 2. వార్ధి | 3. స్నేహితుడు | 4. ముని |
| 5. కమఠము | 6. సురలు | 7. మేఘము | 8. అంతః పురము |
| 9. ఆంజనేయుడు | 10. బ్రహ్మ | 11. గంగ | 12. భార్య |
| 13. భూభర్త | 14. ఆకాశము | 15. నిశ | 16. దేవతలు |
| 17. అమృతము | 18. బంగారము | 19. భూరుహము | 20. పులుంగు |
| 21. జనని | 22. యుద్ధము | 23. అద్దము | 24. కడుపు |
| 25. చేయి | 26. నిశి | 27.అహము | 28. ఆకాశము |
| 29. ధనము | 30. కస్తూరి | 31. ఊడిగము | 32. గంధము |

వ్యతిరేక పదాలు : 2 మార్కులు ( నాలుగు వ్రాయాలి . ఒక్కొక్క దానికి ½ మార్కు )

| | | | |
|---|---|---|---|
| 1. హితము | 2. హాస్యము | 3. హింస | 4. సౌభాగ్యము |
| 5. సుముహూర్తం | 6. సుమతి | 7. సహజం | 8. సరళం |
| 9. సమర్థుడు | 10. సన్యాసులు | 11. సదుద్దేశం | 12. సంతోషం |
| 13. సంతృప్తి | 14.యుద్ధము | 15. మేలు | 16. సందేహం |

| | | | |
|---|---|---|---|
| 17. శబ్దం | 18. శక్తి | 19. వైద్యుడు | 20. వెలుగు |
| 21. విషము | 22. విశ్వాసం | 23. వివేకం | 24. విద్య |
| 25. వ్యతిరేకం | 26. వరము | 27. రక్తి | 28. మిత్రుడు |
| 29.మానవుడు | 30. మర్యాద | 31. పుణ్యం | 32. ప్రాచీనం |
| 33. ప్రఖ్యాతి | 34. ప్రతిష్ఠ | 35. దయ | 36. అదృష్టం |
| 37. నీతి | 38. నిత్యం | 39. ధర్మము | 40. జయము |
| 41. జననము | 42. గౌరవము | 43. కీర్తి | 44. కార్యము |
| 45. కష్టము | 46. ఎత్తు | 47. ఇష్టము | 48. ఆరోగ్యము |
| 49. ఆగ్రహము | 50. ఆదరణ | | |

ప్రకృతి వికృతులు : 2 మార్కులు ( నాలుగు వ్రాయవలెను . ఒక్కొక్క దానికి ½ మార్కు అని గ్రహించ వలెను )

| | | | |
|---|---|---|---|
| 1. పుష్పము | 2. బృంగారము | 3. స్నేహము | 4. కార్యము |
| 5. పుత్రుడు | 6. భరము | 7. కీర్తి | 8. భక్తి |
| 9. దేవి | 10. ప్రక్క | 11. సంభ్రమము | 12. విసువాసము |
| 13. ఎద , ఎడద | 14. గరువము | 15. మది | 16. ఆన |
| 17. పానము | 18. సైగ , సన్న | 19. తబము | 20. గొంతు |
| 21. బుద్ధి | 22. అంగుష్టము | 23. యమున | 24. రాత్రము, రాత్రి |
| 25. స్థలము | 26. వినాయకుడు | 27. కడుపు | 28. వఋవాత |
| 29. ఆకాశము | 30.గుచ్ఛము | 31. అంతఃపురము | 32. సెజ్జ |
| 33. గీము | 34. రత్నము | 35. కన్నె , కన్నియ | 36. పుష్పము |
| 37. నిద్ర | 38. హితము | 39. పుస్తకము | 40. కస్తి |
| 41. ఆర్య | 42. పుణ్యము | 43. బొమ్మ | 44. సహాయము |
| 45. అక్కరము | 46. పద్దెము | 47. మృత్యువు | 48. పండితుడు |
| 49. సింగము | 50. విజ్ఞానము | 51. కార్యము | 52. కబ్బము |
| 53. శాస్త్రము | 54. భాష | 55. ముత్తెము | 56. పీతము |

| | | | |
|---|---|---|---|
| 57. మేఘుము | 58. మనిషి | 59. విద్దె | 60. కత |
| 61. జతనము | 62. అపూర్వము | 63. గౌరవము | 64. గర్వము |
| 65. అన్యాయము | 66. స్వర్ణము | 67. సంతోషము | 68. వంగడము |
| 69. పక్షి | 70. ముఖము | 71. అచ్చెరువు | 72. సముద్రము |
| 73. పశువు | 74. దక్షిణము | 75. మర్యాద | 76. ఓగిరము |
| 77. దమ్మము | 78. జోగి | 79. దోషము | 80. దరి |
| 81.ఉపాధ్యాయుడు | 82.. కుడ్యము | 83. కృష్ణుడు | 84. గాడిద |
| 85. దివ్వె | 86. తుంటరి | 87. దేవాలయము | 88. దైవము |
| 89. నిమేషము | 90. పొంత | 91. బ్రాహ్మణుడు | 92. పారావతము |
| 93. పండు | 94. బోనము | 95. యాత్ర | 96. లచ్చి |
| 97. శ్రీ | 98. స్త్రీ | 99. స్వామి | 100. స్నానము |
| 101. శిష్యుడు | | | |

జాతీయాలు

జాతీయములు : 2 మార్కుల ప్రశ్నలు

గమనిక : రెండు వ్రాయాలి . (2 x 2 = 4)

( అర్ధము, సొంతవాక్యము )

1. వెన్నతో పెట్టిన విద్య

2. యథాతథంగా

3. స్వస్తిచెప్పు

4. మూడు పూవులు – ఆరు కాయలు

5. మూన్నాళ్ళ ముచ్చట

6. మొసలి కన్నీరు

7. ముందరి కాళ్ళకు బంధాలు వేయు

8. ముందడుగు వేయు

9. ముక్కు పచ్చలారని

10. మిన్ను విరిగి

11. మాయనిమచ్చ

12. మసిపూసి మారేడుకాయ చేయు

13. మచ్చుతునక

14. మడమ త్రిప్పని

15. మేకవన్నె పులి

16. భగీరథ ప్రయత్నం

17. భరతవాక్యం

18. మంగళం పాడు

19. బూడిదలో పోసిన పన్నీరు

20. బెల్లం కొట్టిన రాయి

21. పుంఖాను పుంఖంగా

22. చిందర వందర

23. పుస్తకాల పురుగు

24. పట్టు గొమ్మ

25. పానకంలో పుడక

26. పుక్కిట పురాణం

27. నేల ఈనినట్లు

28. తామర తంపర

29. పక్కలో బల్లెము

30. నీళ్ళు గారి పోవు

31. నూరిపోయి

32. నేతి బీరకాయ

33.నిమ్మకు నీరెత్తినట్లు

34. నివురు గప్పిన నిప్పు

35. నాంది పలుకు

36. నిప్పులు గ్రక్కు

37. నీళ్ళునములు

38. నంగనాచి

39. నడుంబిగించు

40. నల్లేరు పై బండినడక

41. తోక త్రొక్కిన తాచు

42. దొందూ దొందే

43. తేట తెల్లం చేయు

44. తేనె పూసిన కత్తి

45. తామర తంపర

46. తూర్పార బట్టు

47. తలమానికం

48.తలలోని నాలుక

49. చేదోడు - వాదోడు

50. తండోప తండాలు

51. చుక్కెదురు

52. చెవినిల్లుకట్టుకొని పోరు

53. చీటికిమాటికి

54. చుక్కల్లో చంద్రుడు

55. చింతాకంత

56. చిలుక పలుకలు

57. చదువు సంధ్యలు

58. చాప క్రింద నీరు

59. గోరంతలు కొండతలు చేయు

60. చంద్రునికో నూలు పోగు

61.  గొడ్డలి పెట్టు

62. గోడమీది పిల్లివాటం

63.గుడ్డిలో మెల్ల

64.  గొంతెమ్మ కోరికలు

65. గీటురాయి

66. గుండె చెరువగు

67.గగ్గోలు పెట్టు

68. గగన కుసుమం

69.కైంకర్యం చేయు

70. కొంగజపం

71. కుక్కలు చింపిన విస్తరి

72.కూపస్థ మండూకం

73. కీలు బొమ్మ

74. కుందేటి కొమ్ము

75.కాలికి బుద్ధి చెప్పు

76. కాకతాళీయం

77. కన్నుల పండుగ

78.కత్తి మీద సాము

79. ఒంటెద్దు పోకడ

80. ఒంటి కాలిమీద లేచుట

81. నివురు గప్పిన నిప్పు

82. తోకతొక్కిన త్రాచు

83. ఏ  ఎండకు  ఆ గొడుగు

84.ఎముక లేని చేయి

85. ఉవ్విళ్ళూరు

86. ఉడతా భక్తి

87. అల్లారుముద్దుగా

88. ఊగిసలాట

89.ఇల్లు పీకి పందిరి వేయు

90. అందె వేసిన చేయి

91. ఆణిముత్యం

92. అత్తారు బత్తెం

93. ఎండ కన్నీరు ఎరుగని

94. ఇసుక వేస్తే రాలనట్లు

95. ఆబాల గోపాలము

96. ఆపాద మస్తకము

97. నఖశిఖ పర్యంతము

98. ఈసడించు

99. గందర గోళం

100. ఏకు మేకగుట

## సామెతలు (4 మార్కులు)

1. మానవసేవయే మాధవసేవ

2. బూడిదలో పోసిన పన్నీరు

3. అడగనిదే అమ్మయినా పెట్టదు .

4.దూరపు కొండలు నునుపు .

5. ఆవు చేలో మేస్తే దూడగట్టున మేయునా ?

6. ఊరంతా ఒకదారి ఉలిపిరి కట్టెది మరొక దారి .

7. ఇంటికి జ్యేష్టాదేవి , పొరుగింటికి లక్ష్మీదేవి

8.ఆలస్యం అమృతం విషం

9.అతి వినయం ధూర్త లక్షణం

10. అంత్య నిష్ఠూరము కన్నా ఆది నిష్ఠూరము మేలు

11. చచ్చినవాడి కన్నులు చారడేసి

12.చంకన బిడ్డను పెట్టుకొని ఊరంతా వెదికినట్లు

13.చింత చచ్చినా పులుపు చావదు .

14. చూసి రమ్మంటే కాల్చివచ్చిన్నట్లు

15.చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు

16.చెవిటి వాని ముందు శంఖమూదినట్లు

17. తన్ను మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరము కదా !

18.తాచెడ్డ కోతి వనమెల్ల చెరిచి నట్లు

19.తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు

20.తిన్న ఇంటి వాసాలు లెక్క బెట్టినట్లు

21. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు

22.దినదిన గండము నూరేళ్ళాయుష్షు

23.దీపముండగానే ఇల్లు చక్క బెట్టు కున్నట్లు

24.దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడు

25. దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లు

26.నారు పోసిన వాడు నీరు పోయడా?

27. నిండు కుండ తొణకదు

28.నిప్పులేనిదే పొగరాదు

29. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది

30.పిచ్చుక మీద బ్రహ్మాస్త్రము

31. పిట్ట కొంచెము కూత ఘనము

32. పులిని చూచి నక్క వాత బెట్టుకున్నట్లు

33. పూవు పుట్టగానే పరిమళిస్తుంది

34.పెరటి చెట్టు మందుకు పనికిరాదు

35.పెద్దల మాట చద్దిమూట

36.మంత్రాలకు చింతకాయలు  రాలుతాయా!

37.ముంజేతి కంకణానికి అద్దమేల ?

38. శివుని అజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు.

39. సూర్యుని ముందు దివిటీ పట్టినట్లు

40. మొక్కై వంగనిదే ! మ్రానైవంగునా!

41.అడుసు త్రొక్క నేల – కాలు కడుగ నేల

42.తాతకి దగ్గు నేర్పినట్లు

43.పిల్ల కాకి కేం తెలుసు ఉండేలు దెబ్బ

44.రాజుల సొమ్ము రాళ్ళ పాలు

45.విత్తు మంచిదైతే చెట్టు మంచిదవుతుంది

46.నేల విడిచిన సాము – తాళం విడిచిన పాట

47.మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగినూనె

48.లేడికి లేచిందే పరుగు

49. అందని ద్రాక్ష పండ్లు పుల్లన

50.అందితే జుట్టు అందకపోతే కాళ్ళు .

51. అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు

52. ఆంజనేయుని ముందు కుప్పిగంతులా?

53. ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు

54.ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు

55.చల్లకు వచ్చి ముంత దాచినట్లు

56.గోటితో పోయే దానికి గొడ్డలి ఎందుకు ?

57.గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు

58.గుడ్డెద్దు చేలో పడినట్లు

59.ఎద్దు ఈనిందంటే దూడను కట్టెయ్య మన్నట్లు .

60.గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారమన్నట్లు .

61. కరవమంటే కప్పకు కోపం - విడవమంటే పాముకు కోపం

62.తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగ్గా చెప్పాలి.

63.పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లు .

64.కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు .

65. కోటి విద్యలు కూటి  కొరకే !

66. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లు

67.కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెరిచినట్లు

68.కుక్క కాటుకి చెప్పుదెబ్బ

69.కుక్క తోక వంకర

70.కాకి పిల్ల కాకికి ముద్దు

71. కాకిలా కలకాలం బ్రతికే కన్నా హంసలా ఆర్నెల్లు బ్రతికితే చాలు

72.కర్ర విరగదు పాము చావదు .

73. కందకు లేని దురద కత్తి పీట కెందుకు?

74.ఓడలు బండ్లు బండ్లు ఓడలు అవుతాయి .

75. ఏరు దాటి తెప్ప తగులు బెట్టినట్లు .

76. ఏనుగు చచ్చినా వెయ్యే ! బ్రతికినా వెయ్యే !

77.ఏ ఎండ కా గొడుగుపట్టు

78.ఎవరికి  వారే యమునా తీరే !

79.ఎక్కడ వేసిన గొంగళి అక్కడే !

80. ఎంత చెట్టుకు అంత  గాలి .

81.ఊళ్లో  పెళ్ళికి కుక్కల  హడావుడి

82. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు .

83.ఇంటిపేరు కస్తూరి . ఇంట్లో గబ్బిలాలకంపు